జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం 21, డిసెంబర్ 202 | www.prajajyothinews.com | పేజీలు :10

## 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ ఓ సి అందజేత

- ఎల్ ఓ సి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్



3లో.



# ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి
- తెలంగాణలో రానున్నది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే
- బిజెపి చీఫ్ ఎన్ రామచందర్ రావు
- నూతనంగా ఎన్నికైన కందుకూరు మహేశ్వరం మండలాల సర్పంచ్ లను ఘనంగా సన్మానం

వివరాలు 7లో..

మహేశ్వరం, డిసెంబర్ 20, (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు,మహేశ్వరం మండలాలలో ఘన విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ సర్పంచ్ లను వారి పాలకవర్గాన్ని శనివారం నాడు రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ ఆధ్వర్యంలో నాంపల్లి లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావుచేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వికసిత్ భారత్ లక్ష్యంలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు అవుతున్నారని దానికి నిదర్శనమే ఇటీవల జరిగినటువంటి సర్పంచ్ ఎలక్షన్ లలో భారతీయ జనతా పార్టీకి విశేష ఆదరణ లభించిందని అన్నారు. రానున్న ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో ప్రజలందరూ భారతీయ జనతా పార్టీని ఆదరించాలని నాయకులు, కార్యకర్తలు,

## మానసిక పరిపక్వత తక్కువగా ఉన్న పిల్లలకు, వారి తల్లిదండ్రుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి



- దివ్యాంగుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యం కల్పించేలా జీవో ని తీసుకొచ్చాం
- ఆ జీవోని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం
- మానసిక వికలాంగుల విషయంలో ప్రభుత్వం స్పందించకపోతే నిరాహార దీక్ష చేపడతాం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

వివరాలు 2లో..

కూకట్ పల్లి, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి) :ప్రత్యేక అవసరాలు గల చిన్నారులు, వారి తల్లిదండ్రుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే నిరాహార దీక్షకు దిగుతానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. బోయినపల్లి మనో వికాస్ నగర్ లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చువల్ డిసెబిలిటీస్

## ప్రజల జీవితాలను కాపాడే బాధ్యత మనందరిపై ఉంది

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 20(ప్రజా జ్యోతి): ప్రజల జీవితాలను కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.

## ప్రతి విద్యార్థి జీవితంలో క్రీడలు ఎంతో ముఖ్యం

-పభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి

శామీర్ పేట్,డిసెంబర్ 20, (ప్రజాజ్యోతి)ప్రతీ విద్యార్థి జీవితంలో క్రీడలు ఎంతో ముఖ్యమని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, అన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా మూడుచింత లపల్లి మున్సిపాలిటీ పరిధి జగన్ గూడ లోని మైనార్టీ గురుకుల పాఠశాలలో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సొసైటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉమ్మడి రంగారెడ



# హైదరాబాద్ రియల్ ఎస్టేట్ వృద్ధికి గణనీయంగా దోహదపడగలిగాం

- కొనుగోలు దారుల విలువలు కాపాడటమే లక్ష్యం
- పరిశ్రమ సమస్యలను అధిగమించేందుకు రియల్ ఎస్టేట్, ప్రభుత్వాన్ని అనుసంధానించడం
- లి నరెడ్కో తెలంగాణ అధ్యక్షులు విజయ సాయి మేకా
- శంషాబాద్ లోని ఫోర్ట్ గ్రాండ్ లో నరెడ్కో తెలంగాణ 30వ వార్షికోత్సవ వేడుకలు








**రాజేంద్రనగర్, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి)** హైదరాబాద్ రియల్ ఎస్టేట్ వృద్ధికి గణనీయంగా దోహదపడగలిగాం అని నరెడ్కో తెలంగాణ అధ్యక్షులు విజయ సాయి మేకా అన్నారు. నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ తెలంగాణ సభ్యులు తమ 30 సంవత్సరాల వార్షికోత్సవాన్ని నిర్వహించకునేందుకు సిద్ధమయ్యారు. మొదటగా 1995 లో స్థాపించబడిన నరెడ్కో సంస్థ రాష్ట్ర శాఖ దాని ప్రత్యక్ష వాటాదారుల భాగస్వామ్యం ద్వారా రియల్ ఎస్టేట్ రంగంలో కీలక పాత్ర పోషించింది. ప్రభుత్వం, పరిశ్రమ, కొనుగోలుదారుల మధ్య అంతరాన్ని సమర్థవంతంగా తగ్గించడం ద్వారా, నరెడ్కో తెలంగాణ పారదర్శక, విధాన–అనుగుణ్య, వృద్ధి–ఆధారిత రియల్ ఎస్టేట్ వాతావరణాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించింది. ప్రధాన వార్షిక ప్రాపర్టీ షోలు, ఇతర పరిశ్రమ వేదికల ద్వారా, అసోసియేషన్ అర్థవంతమైన సంభాషణను ప్రారంభించింది.
నరెడ్కో తెలంగాణ అధ్యక్షులు విజయ సాయి మేకా మాట్లాడుతూ హైదరాబాద్‌లో అసోసియేషన్ ప్రయాణాన్ని గుర్తుచేసుకున్నారు. “మేం పరిశ్రమలోకి ప్రవేశించి 30 ఏళు అయింది. నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్మెంట్ కౌన్సిల్ సభ్యులుగా, హైదరాబాద్ రియల్ ఎస్టేట్ వృద్ధికి గణనీయంగా దోహదపడగలిగాం. 2010ల ప్రారంభం నుండి కూడా విధానాల కోసం కృషి, వివిధ కార్యక్రమాల ద్వారా, సభ్యులు విజయవంతంగా సమాజంతో అనుసంధానం అవగలిగాం. ప్రైవేట్, ప్రభుత్వ రంగాల మధ్య సహకారాన్ని ప్రోత్సహించగలిగాం. ప్రీమియం నివాస ప్రాంతాలు మొదలుకొని వాణిజ్య కార్యాలయాల వరకు, నగరం మన ఊహకు అందని రీతి లో అభివృద్ధి చెందింది. ఈ ప్రయాణంలో నరెడ్కో తెలంగాణ కీలక పాత్ర పోషించింది. వివిధ వాటా దారుల మ ధ్య సంభాషణలను సులభతరం చేయడం ద్వారా, మేము విధాన నిర్ణేతలు, కొనుగోలుదారులు, డెవలపర్లు మొదలైన వారి మధ్య వాస్తవిక అంచనాలను ఏర్పరచగలిగాం. తద్వారా నగరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం సజావుగా సాగేలా చూసుకున్నాం. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ముందుకు కొనసాగుతాం అని అ న్నారు.

**నరెడ్కో తెలంగాణ ప్రధాన కార్యదర్శి కె. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ**
ఈ అసోసియేషన్‌లో భాగంగా నా ప్రయాణం ఎంతో విశేషంగా సాగింది. 1995లో అసోసియేషన్ మొదటిసారిగా స్థాపించబడినప్పుడు, సైబర్ టవర్స్ ప్రారం భోత్సవానికి ముందు 2000వ దశకం ప్రారంభంలో రియల్ ఎస్టేట్ మార్కెట్ ఆర్థిక మాంద్యంలో ఉండింది. గత కొన్నేళ్లుగా, ఈ రంగంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురయ్యాయి, కానీ అన్ని అనిశ్చితుల మధ్య కూడా, ఈ రోజు నరెడ్కో తెలంగాణలో భాగంగా మీ అందరి ముందు నిలబడగలిగినందుకు నేను గర్విస్తున్నాను. హైదరా బాద్ యొక్క అభివృద్ధి చెందుతున్న రియల్ ఎస్టేట్ రంగానికి సేవ చేస్తూనే ఉంటాను అని అన్నారు.

## న్యూ బోయినపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషకాహార కిట్ల పంపిణీ





**బోయినపల్లి, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):** న్యూ బోయినపల్లి పెద్దతోకట్ట నేతాజీ నగర్‌లోని అంగన్వాడి కేంద్రంలో జేపీ యువ సేన ఆధ్వర్యంలో శనివారం మూడు నుండి ఐదు సంవత్సరాల చిన్నారులకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ అధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు పోషకాహార కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్యమే దేశ భవిష్యత్తు అని, వారికి అవసరమైన పౌష్టికాహారం అందించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. సహకరిస్తున్న దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పిల్లలకు బాదాం, పిస్తా, క్యాడ్‌బరీ చాక్లెట్లు, స్టేషనరీతో పాటు ఇతర అవసరమైన వస్తువులతో కూడిన పోషకాహార కిట్లను అందజేశామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మంగతో పాటు స్థానికులు గోపీ, నాగేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైబ్ ఆఫ్ వర్ణిక ఎగ్జిబిషన్

### బిజెపి సీనియర్ నాయకురాలు ఉప్పల రాజ్యలక్ష్మి




**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** కర్మన్ ఘాట్ లోని శ్రీలక్ష్మి కన్వెన్షన్ హాల్ లో శనివారం వైబ్ ఆఫ్ వర్ణిక ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్ నిర్వాహకులు బిజెపి సీనియర్ నాయకురాలు ఉప్పల రాజ్యలక్ష్మి, శ్రీధర్ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బొగ్గరపు దయానంద గుప్త, అమరాధి లక్ష్మీనారాయణ, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు, బొగ్గరపు శరత్, హాజరై, దీపారాధన చేసి ఎగ్జిబిషన్ ప్రారంభించారు. నిర్వాహకులు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ, ఈ ఎగ్జిబిషన్ లో వివిధ రకాల వెరైటీ జువెలరీ, సారీస్ , ఫన్, ఫుడ్ ఐటమ్స్ తో మొత్తం 150 స్టాళ్లను ఏర్పాటు చేశామని తెలిపారు. వినియోగదారులకు అందుబాటు ధరల్లో నాణ్యమైన ఉత్పత్తులు అందించడంతో కస్టమర్లు ఎంతో ఆనందం వ్యక్తం చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిర్వహించిన తంబోలా గేమ్స్ సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గేమ్స్‌లో విజయం సాధించిన విజేతలకు బహుమానాలు అందజేశారు. ఈ ఎగ్జిబిషన్ కార్యక్రమంలో సృజన, వాసవి, సరిత, సంతోషిని, పావని, భవాని తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి పేదల నోటికాడ ముద్దను లాగేయడమే బీజేపీ ప్రభుత్వ అంతిమ లక్ష్యం

### - కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్






**బోయిన్ పల్లి, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని (యంజీ నరేగా) రద్దు చేసి, దాని స్థానంలో వీబీ రామ్ జీ పేరుతో కొత్త బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టి ఆమోదింపజేసిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఖరికి నిరసనగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో శనివారం సికింద్రాబాద్ ఎంజీ రోడ్‌లోని గాంధీజీ విగ్రహం వద్ద భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ధర్నాను ఉద్దేశించి ఆయన మీడియాతో మాట్లాడుతూ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడం ద్వారా పేద ప్రజల నోటికాడ ముద్దను లాగేయడమే బీజేపీ ప్రభుత్వ అంతిమ లక్ష్యమని తీవ్ర విమర్శలు చేశారు. ఈ బిల్లు కేవలం పేరు మార్పు కోసం తెచ్చింది కాదని, దీని వెనుక రాష్ట్రాల హక్కులను హరించే కుట్ర దాగి ఉందని అన్నారు. దేవుళ్ల పేర్లతో పథకాలు తీసుకొస్తూ, ప్రజలపై దెయ్యాల పనులు చేస్తున్నది బీజేపీ ప్రభుత్వమేనని మండిపడ్డారు. పథకాలలో గాంధీ, నెహ్రూ పేర్లు మార్చగలరేమో గానీ, ప్రజల హృదయాల నుంచి వారిని వేరు చేయలేరని స్పష్టం చేశారు. ఇంతకుముందు కేంద్రం 90 శాతం, రాష్ట్రాలు 10 శాతం నిధులు భరిస్తే, ఈ కొత్త చట్టం ద్వారా రాష్ట్రాలపై 40 శాతం భారం మోపుతున్నారని ఆరోపించారు. తక్షణమే ఈ బిల్లును వెనక్కి తీసుకుని, మహాత్మా గాంధీ పేరుతోనే పాత పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు, మంత్రులు, సహచర ఎమ్మెల్యేలు, వివిధ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# మానసిక పరిపక్వత తక్కువగా ఉన్న పిల్లలకు, వారి తల్లిదండ్రుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి

**దివ్యాంగుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యం కల్పించేలా జీవో నితీసుకొచ్చాం**

**ఆ జీవోని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం**

**మానసిక వికలాంగుల విషయంలో ప్రభుత్వం స్పందించకపోతే నిరాహార దీక్ష చేపడతాం**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**



**కూకట్ పల్లి, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి) :** ప్రత్యేక అవసరాలు గల చిన్నారులు, వారి తల్లిదండ్రుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే నిరాహార దీక్షకు దిగుతానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. బోయినపల్లి మనో వికాస్ నగర్ లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చువల్ డిసెబిలిటీస్ (ఎస్ఐఈపీఐడీ)లో శిక్షణ పొందుతున్న ప్రత్యేక అవసరాలు గల చిన్నారులు, వారి తల్లిదండ్రులతో కవిత సమావేశం అయ్యారు. ఇటీవల 'జాగృతి జనం బాట' కార్యక్రమంలో భాగంగా ఎన్ఐఈపీఐడీని సందర్శించిన కవిత శనివారం జాగృతి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో చిన్నారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ మానసిక పరిపక్వత తక్కువగా ఉన్న పిల్లలకు ఏ ప్రభుత్వం వచ్చినా సరైన మేలు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో మానసిక ఎదుగుదల తక్కువగా ఉన్న వారిని గతంలో దివ్యాంగులుగా పరిగణించలేదని, అయితే పార్లమెంట్లో పోరాటం చేసి 21 రకాల సమస్యలు ఉన్న వారిని దివ్యాంగులుగా గుర్తింపునిచ్చేలా చేశామని తెలిపారు. తెలంగాణలో దివ్యాంగుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యం కల్పించేలా తానే పోరాటం చేసి జీవో తీసుకొచ్చినప్పటికీ, అది సరిగ్గా అమలు కావడం లేదని కవిత విమర్శించారు. మానసిక ఎదుగుదల తక్కువగా ఉన్న పిల్లల తల్లిదండ్రుల బాధలు తనకు తెలుసని, వారికి ఇళ్లు కూడా అద్దెకు దొరకని పరిస్థితి ఉందన్నారు. అందుకే వారికి డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ సమస్యతో బాధపడుతున్న వారు దాదాపు లక్ష మంది వరకు ఉంటారని, వారందరికీ పెన్షన్ ఇవ్వగలిగే స్థితిలో ప్రభుత్వం ఉందని కవిత అన్నారు. ప్రతి ప్రభుత్వ పథకంలో మెంటల్లీ, ఫిజికల్లీ ఛాలెంజ్ ఉన్న పిల్లల తల్లిదండ్రులకు ప్రాధాన్యం ఇవ్వాలని, అలాగే భర్త చనిపోయిన మహిళలు, ఒంటరి మహిళలకు కూడా పెన్షన్ల విషయంలో ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు.

## ఆశలతో ఆన్లైన్ పేరుతో వెట్టి చాకిరి నీ, వేధింపులను అరికట్టాలి - సీఐటీయూ



**బాలానగర్, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి) :**
కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలో గల బాలానగర్ పిహెచ్సి ముందు ఆశలు నిరసన కార్యక్రమం చేశారు. ఈ మధ్యకాలంలో కొత్తగా చేరిన ఆశలకు ఎలాంటి శిక్షణ ఇవ్వకుండా పనులు చేపిస్తున్నారు. కానీ జాతీయ ఆరోగ్య మిషన్ మార్గదర్శకాల ప్రకారం, ఆశాలకు ప్రారంభ, కాలానుగుణ శిక్షణ తప్పనిసరిగా ఇవ్వాలి. పైగా ఆశ వీధులలో ఆన్లైన్ పనులు లేవు, కానీ ఆశాలతో ఆన్లైన్ పనులు చేపిస్తున్నారు. ఇలా ప్రశ్నించిన పాపానికి ఏఎంసీ టార్గెట్ల పేరిట ఆచాలని టార్గెట్ చేసి వారి అక్టోబర్ నెల మొత్తం పార్థసా కాలనీ జీరో చేసి ఏడు మందికి ఎలాంటి పార్వతీశం రాకుండా చేశారు. అంతేకాకుండా ఏఎన్సులు చేయకుంటే ఉద్యోగం తీసేస్తామని బెదిరింపులకు పాల్పడడం చాలా దుర్మార్గం అని అన్నారు. ఆశాలు కోవిడ్ సమయంలో పేద ప్రజలకి కరోణ బారిన పడకుండా వారి ప్రాణాలను లెక్కచేయకుండా సేవ చేసిన వీర వనిత లను వేదించడం వినలేని బూతులు తిట్టడం ఆలా చేసిన వారికె మద్దత్తు గా అధికారులు ఉంటూ ఆశలను వేదిచడం బాధాకరం. వారి పై చర్యలు తీసుకోవాలని 7 మంది ఆశలకు అక్టోబర్ నెల పారితోషకం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హామీ ప్రకారం కనీస వేతనం 18,000 ఆశలకు ఇవ్వాలని, ఆశలకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వం నీ కోరారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర ఆశ వర్కర్స్ యూనియన్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి రేవతి, ఆశ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉన్నికృష్ణ, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐ. రాజశేఖర్, జిల్లా అధ్యక్షులురాలు అనిత, సబియా, విజయ లక్ష్మి, భాగ్య లక్ష్మి, సోమలత తదితరులు పాల్గొన్నారు.

# గౌతమి నగర్ కాలనీలో సమస్యలపై అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్ శ్రీనివాసరావు



**కూకట్ పల్లి, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని గౌతమి నగర్ కాలనీ లో గల పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం, జలమండలి అధికారులతో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, కాలనీ వాసులతో కలిసి స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ కాలనీ వారి విజ్ఞప్తి మేరకు జిహెచ్ఎంసి, జలమండలి అధికారులతో కలిసి కాలనీ లో పర్యటించి ప్రతి చిన్న సమస్య గురించి చర్చించి, వెంటనే సమస్యలు పరిష్కారం జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. పలు కాలనీ లలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లు గా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యం అని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని అన్నారు. అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ మహదేవ్, జలమండలి మేనేజర్ విలియమ్స్ వర్క్ ఇన్స్పెక్టర్ నాగరాజు, సూపర్వైజర్ నరేంద్ర, సిబ్బంది, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కాలే యాదయ్యపై తప్పడు ఆరోపణలు చేయడం మానుకోవాలి...

**శంకర్ పల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి...**



**శంకర్ పల్లిబీ డిసెంబర్ 20(ప్రజా జ్యోతి )** చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కే ఎస్ రత్నం ప్రస్తుత ఎమ్మెల్యే కాలే యాదయ్య పై చేసిన తప్పుడు ఆరోపణలు మానుకోవాలి లేకుంటే చేవెళ్ల ప్రజలు తగిన బుద్ధి చెప్తారని శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూర్త గోవిందమ్మ గోపాల్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఏఎంసీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కాలే యాదయ్య కు మున్సిపల్ నుంచి డిజల్, డ్రైవర్ కు జీతాలు ఇవ్వవలసిన విధంగా లేదని అన్నారు, ఎల్లపుడు ప్రజలకు అందుబాటులో ఉండి, గ్రామాలలో ఎపుడు ప్రజా సమస్యలు పరిష్కరించే ఎమ్మెల్యే కాలే యాదయ్య పై మాజీ ఎమ్మెల్యే కే ఎస్ రత్నం తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. చేసిన ఆరోపణలు రుజువు చేయాలనీ లేకుంటే చేవెళ్ల ప్రజలు తగిన సమయంలో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు సర్తజ్, మల్లేష్,ప్రశాంత్, సాత సంతోష్, శ్రీహరి,నాయకులు ఎస్ శ్రీనివాస్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ ఓ సి అందజేత

**- ఎల్ ఓ సి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్**



**బోయిన్పల్లి, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని మోండా డివిజన్ శివాజీ నగర్కు చెందిన శ్రీనివాస్ కుమారుడు రాజు అనారోగ్యానికి గురై నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. చికిత్స ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ను సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి తన కార్యాలయం ద్వారా ప్రభుత్వానికి ఎల్ ఓ సి కోసం దరఖాస్తు చేశారు. దీనిపై ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 2,50,000/- విలువైన ఎల్ ఓ సి ను శనివారం పికెట్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శ్రీగణేష్ అందజేశారు. ఈ సందర్భంగా రాజు త్వరగా కోలుకుని ఆరోగ్యకరమైన జీవనం కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్న ఎమ్మెల్యే, చికిత్సకు సంబంధించి ఎలాంటి అవసరం వచ్చినా నిమ్స్ వైద్యులతో మాట్లాడి సహాయం చేస్తానని బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బల్వంత్ రెడ్డి, మారుతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ లో ఘనంగా ముదిరాజ్ జెండా పండుగ

**- ముదిరాజ్ లు అందరూ ఏకతాటిపై ఉండి ఐక్యతను చాటుకోవాలి**

**- బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఆకుల నరేందర్**



**బాలానగర్, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి)** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఆకుల నరేందర్ ముది రాజ్ ఆధ్వర్యంలో ముదిరాజ్ బస్తి దగ్గర ముదిరాజ్ జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. అనంతరం ముదిరాజ్ సంఘం సభ్యులు జెండాను ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఆకుల నరేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం సభ్యులు ఏకతాటి పై ఉండి ప్రతి రంగాలలో ముదిరాజులు అగ్రస్థానంలో ఉండాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ముదిరాజుల ఐక్యత చాటి రాజ్యాధికారాన్ని దక్కించుకోవాలని అన్నారు. ముదిరాజులకు ఏ సమస్య వచ్చినా తాను ముందుండి పోరాడుతానని ఆకుల నరేందర్ తెలిపారు.

## పజలు కుల, మతాలకు అతీతంగా అన్ని పండుగలు జరుపుకోవడం హర్షనియం

### -గ్రాండ్ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజక వర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్ క్రీస్తు అపొస్తులీక్ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రాండ్ క్రిస్మస్ వేడుకలకు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై పాస్టర్లు, స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ లోక రక్షకుడు, కరుణామయుడు, ఏసుక్రీస్తు పుట్టిన పవిత్రమైన రోజున జరుపుకునే క్రిస్మస్ పండుగ అందరూ ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ లోని ప్రజలందరూ కుల, మతాలకు అతీతంగా అన్ని పండుగలు కలిసిమెలిసి చేసుకోవడం ఆనందించదగ్గ విషయం అని అన్నారు. డివిజన్ ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయుకులు, చర్చ్ పాస్టర్లు, క్రిస్టియన్ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## డీసీపీ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేసిన రంగారెడ్డి జిల్లా (అర్బన్) బిజెపి నాయకులు




**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** ఎల్బీనగర్ రింగ్ రోడ్డులో అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ప్రతిష్టాపనకు అనుమతి కోరుతూ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ కొప్పుల నరసింహారెడ్డి నవజీవన్ రెడ్డి , బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి పాల్గొని డీసీపీ కార్యాలయంలో పోలీస్ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. బిజెపి నాయకులు మాట్లాడుతూభారత రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన మహానేత అటల్ బిహారీ వాజపేయి విగ్రహాన్ని ఎల్బీనగర్ లో ప్రతిష్ఠించడం ద్వారా యువతకు స్ఫూర్తి కలుగుతుందని తెలిపారు. ప్రజల సహకారం మరియు చట్టబద్ధమైన అనుమతులతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ సహకారం కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా, నగర నాయకులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కొరిమి చంద్రమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన సిరిగిరిపురం మాజీ సర్పంచ్ కాసుల సురేష్

### -సిరిగిరిపురం ప్రాథమిక పాఠశాలలో ఎనలేని సేవలు అందించిన కొరిమి చంద్రమ్మ



**మహేశ్వరం, డిసెంబర్ 20, (ప్రజా జ్యోతి)** సిరిగిరిపురం ప్రాథమిక పాఠశాలలో ఎనలేని సేవలు అందించిన కొరిమి చంద్రమ్మ కుటుంబాన్ని సిరిగిరిపురం మాజీ సర్పంచ్ కాసుల సురేష్ పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. సిరిగిరిపురం కొరిమి చంద్రమ్మ మన మధ్య లేరని తెలుపుటకు చింతిస్తున్నానని గత 30 సంవత్సరాలుగా సిరిగిరిపురం ప్రాథమిక పాఠశాలలో ఎనలేని సేవలు అందించారు. వారికి గ్రామస్తులు ప్రతి ఒక్క విద్యార్థి కూడా రుణపడి ఉంటారని తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి అండగా ఉంటామని ధైర్యం చెప్పి చంద్రమ్మ అంత్యక్రియలకు దశదినకర్మ నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు 55000 యాభై ఐదు వేల రూపాయలను మాజీ సర్పంచ్ కాసుల సురేష్ అందజేశారు.

# నాగార్జున నగర్ కాలనీకి మౌలిక వసతుల కల్పనకు కృషి

### -రూ.20 లక్షల నిధులతో నాగార్జున కాలనీలో రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్ సతీష్ గౌడ్



**బాలానగర్, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి) :** నాగార్జున నగర్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని నాగార్జున కాలనీ లో గతంలో చిన్న వర్షానికి కూడా కాలనీ జలమయం అయ్యేదని దానికి ముందు ప్రణాళికగా బద్దంగా గౌతమ్ నగర్ పైనుండి, ఎయిర్పోర్ట్ రోడ్డు నుండి వచ్చే వర్షపు నీరు ట్రెంచ్ ఏర్పాటు చేసి డైవర్షన్ చేయడం వలన 40% సమస్య పరిష్కరించబడిందని కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ తెలియజేశారు. ఆ తర్వాత గౌతమ్ నగర్ కి నాగార్జున కాలనీకి నాలుగు ఫీట్ల డౌన్ ఉండడంతో వర్షం వచ్చినప్పుడు వరద నీరు చేరి ఇళ్లలోకి నీరు చేరి సమస్య వస్తున్నందున కార్పొరేటర్ గతంలో అధికారులతో పర్యటించి రూ. 20 లక్షల జిహెచ్ఎంసి నిధులు మంజూరు చేయించుకుని ఎమ్మెల్యే మాధవరం కృష్ణ సహకారంతో రోడ్డు పనులు ప్రారంభించారు. మూడున్నర నుంచి 4 ఫీట్ల ఎత్తు పెంచడంతో గతం లో వరద వచ్చినప్పటికీ ముంపు గురి కాకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. నాగార్జున కాలనీలో అన్ని పనులు పూర్తి చేసినందుకు కాలనీవాసులు కార్పొరేటర్ ని శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, సత్యనారాయణ యాదవ్, సలావుద్దీన్, మాణిక్యం, ఖలీమ్, ఖలీల్, అస్లాం, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు అధికారులతో సమన్వయంతో పని-చేయాలి

### -దిల్వార్ గూడ గ్రామ సర్పంచ్ సభవత్ మంజుల ఛత్రు నాయక్ ని అభినందించిన
### -మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





**మహేశ్వరం, డిసెంబర్ 20, (ప్రజా జ్యోతి)** గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు అధికారులతో సమన్వయంతో పని చేయాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం మండల పరిధిలోని దిల్వార్ గూడ గ్రామ సర్పంచ్ సభవత్ మంజుల ఛత్రు నాయక్ ఏకగ్రీవంగా ఏనుకున్న సందర్భంగా సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్, వార్డు సభ్యులందరినీ మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శాలువాలతో సత్కరించి హృదయపూర్వకంగా అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులతో సమన్వయంతో పనిచేయాలని నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్, బీజేపీ, పార్టీ నుండి బి ఆర్ ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోనికి అహనించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 28న జరిగే బీసీ జన భోజనాల కార్యక్రమం విజయవంతం చేయండి



## అనన్య ఎకో రిసార్ట్స్ లో బీసీ జన భోజనాల గోడపత్రిక ఆవిష్కరణ

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బీసీ 130 కులాల ఐక్యతే లక్ష్యంగా ఏర్పాటు చేసిన బీసీ జన భోజనాల గోడ పత్రిక శనివారం ఉదయం ఆటోనగర్ లోని అనన్య ఎకో రిసార్ట్స్ లో బీసీ నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ నేతలు మాట్లాడుతూ ఈ నెల 28న జరిగే బీసీ జన భోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 130 బీసీ కులాల ఐక్యతతోనే బీసీ రాజ్యాధికారం సాధ్యమని, కలసి తిందాం రాజ్యాధికారాన్ని పంచుకుందామని అన్నారు. రాష్ట్రంలో జరగనున్న స్థానిక ఎన్నికలే లక్ష్యంగా బీసీవాదాన్ని బలోపేతం చేస్తామని నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరమ్మ యాదవ్, ముద్దగౌని లక్ష్మీ ప్రసన్న, కుంట్లూరు వెంకటేష్ గౌడ్, గుజ్జ సత్యం, బొమ్మ రఘురాం నేత, కూరెళ్ళ వేములయ్య గౌడ్, పెద్ది జగదీష్ నేత, మల్యాల మదన్మోహన్ పటేల్, పొట్టబత్తిని జ్ఞానేశ్వర్ నేత, కందికంటి శ్రీధర్ గౌడ్, ఓరుగంటి వెంకటేష్ గౌడ్, దుస్స యాదగిరి, జాతీయ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ కట్ట బబ్లూ గౌడ్, పూల నాగరాజు, ఉమా యాదవ్, బత్తిని సురేందర్ గౌడ్, బొంగు వెంకటేష్ గౌడ్, కారింగుల నరేందర్ గౌడ్ మరియు నిర్వహణ కమిటీ సభ్యులు చామకూర రాజు, కేవీ గౌడ్, విశ్వనాథుల పుష్పగిరి తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుల గుండె చప్పుడు కేసీఆర్ వైఎస్ జగన్

- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి రాబోయేది భారాస, వైసీపీనే
- సంక్షేమానికి చిరునామా వైఎస్ జగన్ పాలన
- అమరావతి, తాడేపల్లి, వైసీపీ కార్యాలయం, విజయవాడలో జగన్ బర్త్ డే సందర్భంగా కటౌట్లు
- ఆంధ్రప్రదేశ్ లో కేసీఆర్, కేటీఆర్, జగన్ కలిసి ఉండటంతో చర్చనీయాంశం
- కేసీఆర్, కేటీఆర్, వైఎస్ జగన్ కు అత్యంత సన్నిహితులుగా ఉంటున్న రవీందర్ యాదవ్
- భారీ కటౌట్ లను ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి యువ నాయకులు




**శేరిలింగంపల్లి,డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి):** ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్, భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లతో పాటు వైఎస్ జగన్ కలిసి ఉన్న కటౌట్ లు అమరావతి,తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయం,విజయవాడలో వెలిశాయి. సంక్షేమ ప్రధాత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు అని తెలుపుతూ శేరిలింగంపల్లికి చెందిన భారాస సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ వీటిని ఏర్పాటు చేశారు. వైసీపీ కార్యకర్తలు,నాయకులనే కాదు,తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లోని రాజకీయ వర్గాల్లో విపరీతంగా చర్చ సాగింది. ఈ మధ్య కేటీఆర్,జగన్ సైతం బెంగళూరులో కలవడం,ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి,తాడేపల్లి, విజయవాడలో కేసీఆర్,కేటీఆర్, జగన్ కలిసి ఉన్నట్లుగా కటౌట్ లు కనిపించడంతో చర్చనీయాంశంగా మారింది. వైసీపీ, భారాస మధ్య బలమైన దోస్తీ కొనసాగుతుందని చెబుతూ,వచ్చే ఎన్నికల్లో ఇటు కేసీఆర్, అటు జగన్ అధికారంలోకి రాబోతున్నారనే సందేశాన్ని ఇచ్చేలా కటౌట్ లు ఏర్పాటు చేశారు. పలు చోట్ల కటౌట్ లను ఏర్పాటు చేయకుండా కూటమి నాయకులు,అధికారులు ఇబ్బందులు సృష్టించినా శేరిలింగంపల్లి యువనాయకులు రవీందర్ యాదవ్ వెనక్కి తగ్గకుండా తన అభిమానాన్ని చాటుకున్నారు. వైఎస్ జగన్ ను ఈ మధ్య రవీందర్ యాదవ్ ప్రతేకంగా కలిసి పలు విషయాలు సైతం చర్చించారు. ఆదివారం జన్మదినోత్సవం సందర్భంగా రవీందర్ యాదవ్ మాజీ సీఎం వైఎస్ జగన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటు చేయడంపై ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో కేసీఆర్, వైఎస్ జగన్ అధికారంలోకి రాబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాలు సంక్షేమం, అభివృద్ధిలో ముందు ఉండాలంటే కేసీఆర్, వైఎస్ జగన్ అధికారంలోకి రావాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు, అన్యాయాలపై వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. సామాన్యుల ధైర్యం కేసీఆర్,వైఎస్ జగన్ అని రవీందర్ యాదవ్ కొనియడారు.

# బీసీ వెల్ఫేర్ పాఠశాల లో అట్టహాసంగా ప్రారంభమైన రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలు

- ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించిన బీసీ వెల్ఫేర్ కార్యదర్శి బి.సైదులు
- క్రీడాపోటీల్లో పాల్గొన్న 1150 మంది క్రీడాకారులు









**శామీర్ పేట్ డిసెంబరు 20 (ప్రజాజ్యోతి)** శామీర్ పేట్ మండలం తుర్కపల్లిలోని జూబ్లిహిల్స్, నాంపల్లి ప్రాంతాలకు చెందిన ప్రభుత్వ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల గ్రౌండ్ లో రాష్ట్ర స్థాయి బాయిస్ గేమ్స్, స్పోర్ట్స్ మీట్ క్రీడాపోటీలను రాష్ట్ర గురుకుల బీసీ వెల్ఫేర్ కార్యదర్శి బి. సైదులు అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను నేటి నుండీ 23వ తేది వరకు నాలుగు రోజుల పాటు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ క్రీడాపోటీల్లో ఉమ్మడి పది జిల్లాలకు చెందిన గురుకుల బీసీ వెల్ఫేర్ పాఠశాలల విద్యార్థులు 1150 మంది బాలుర విద్యార్థులు పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. ఈ క్రీడాపోటీలను విజయవంతంగా నిర్వహించేందుకై పాఠశాల గ్రౌండ్ లో హైదరాబాద్ ఆర్సిఓ గౌతమ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీను ఆధ్వర్యంలో అవసరమైన ఏర్పాట్లను చురుగ్గా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో జాయింట్ సెక్రటరీ లు, మద్దిలేటి,తిరుపతి, వివిధ జిల్లాల క్రీడాకారులు, వివిధ జిల్లాల అర్సీఓ లు, సీనియర్ ఫిసికల్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి,భాస్కర్, రాజన్న, శ్రీనివాస్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో - ముత్యాల ముగ్గుల పోటీలు తాడి బోయిన రామస్వామి



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి):** మన సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ,5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా శనివారం ఆర్ బి ఆర్ కాంప్లెక్స్ ఫోర్త్ బ్లాక్ లింగంపల్లి బాపునగర్ నందు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా,ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ... పరిశుభ్రత,ఆరోగ్యం,అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి,సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరం కూడా మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు. ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపుపిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటిలోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీరక భంగిమలలో పనిచేయవలసి ఉంటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు అని అన్నారు. పోటీలలో విజేతల ఎంపికలో ఉమాచంద్రశేఖర్ విజయలక్ష్మి జడ్జీలుగా వ్యవహరించారు. ఈ పోటీలలో 75 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాళ్ళు,కస్తూరి,తన్వీర్ బేగం, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి,శివరామకృష్ణ,చంద్రశేఖర్,రమ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు తొలగింపుపై నిరసన

- కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయండి
- చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్న గారి శ్రీకాంత్ రెడ్డి



**చేవెళ్ల డిసెంబర్ 20(ప్రజాజ్యోతి):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహాత్మాగాంధీజీ పేరు తొలగించినందుకు నిరసనగా ఆదివారం మొయినాబాద్ మండలం అజీజ్ నగర్ లోని గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్న గారి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామెన భీమ్ భరత్ ఆధ్వర్యంలో ఉదయం 10:30 గంటలకు నిరసన కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి ఎమ్మెల్యేలు నియోజకవర్గం ఇన్చార్యులు మాజీ ఎంపీలు హాజరవుతారని తెలిపారు. కావున ఇట్టి నిరసన కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రతి మండల అధ్యక్షులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాలు విజయవంతం చేయాలని కోరారు.

## బాటసింగారంలో కబ్జాకు గురవుతున్న గ్రామకంఠం భూమిని కాపాడండి

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు బండి గారి విష్ణు గౌడ్ వినతి పత్రం



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం బాటసింగారం గ్రామపంచాయతీ రెవెన్యూ పరిధిలోని గ్రామకంఠం భూమి కబ్జాకు గురవుతుందంటూ బాటసింగారం మాజీ ఎంపీటీసీ బండి గారి విష్ణు గౌడ్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం వినతి పత్రం అందజేశారు. బాటసింగారం గ్రామపంచాయతీ రెవెన్యూ పరిధిలోని శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయ ముందు గ్రామ పంచాయతీకి చెందిన ఎకరాలు 1:30 గుంటల గ్రామ కంఠం భూమి ఉన్నదని, ఇటీవల కొందరు కబ్జాదారులు గ్రామకంఠం భూమిపై కన్నేసి కబ్జా చేసి కడీలు కూడా పాతి కబ్జాకు పాల్పడ్డారని, దీనిపై సమగ్ర విచారణ జరిపించి భూ కబ్జాదారుల చెర నుండి భూమిని సంరక్షించి బాటసింగారం గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలకు ఆ భూమిని కేటాయించి వారికి నీడ కల్పించాలని, అలాగే గ్రామకంఠం భూమిని కబ్జా చేసిన కబ్జాదారులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీటీసీ బండి గారి విష్ణు గౌడ్ కలెక్టర్ కార్యాలయంలో ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు.

## సెయింట్ పీటర్స్ హై స్కూల్ లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

### - క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న పాటశాల సెక్రటరీ అల్ఫోన్స్ రెడ్డి, డైరెక్టర్ అరుణ రెడ్డి ప్రిన్సిపాల్ సువర్ణ

**బోయినపల్లి, డిసెంబర్ 20. (ప్రజా జ్యోతి):** క్రిస్మస్ పండుగ అంటే ఆనందం, దాతృత్వం కరుణతో కూడిన పండుగ అని బోయినపల్లి సెయింట్ పీటర్స్ పాఠశాల కరస్పాండెంట్ అల్ఫోన్స్ రెడ్డి అన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు గీతాలు ఆలపించి మధురమైన క్రిస్మస్ కారోల్స్ పండుగ స్ఫూర్తితో గడిపారు. ఈ సందర్భంగా సాంటా క్లాజ్ సందడి, క్రిస్మస్ కేక్ కటింగ్ ప్రతి విద్యార్థికి క్రిస్మస్ బహుమతుల పంపిణీ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం ఆయన మాట్లాడుతు ప్రేమ, వినయం సేవాభావమే క్రిస్మస్ వేడుకలకు నిజమైన అర్థమని ఆయన వ్యాఖ్యానించారు. అదేవిదంగా డైరెక్టర్ అరుణ రెడ్డి, ప్రిన్సిపల్ కె సువర్ణ లు వేడుకలకు హాజరైన విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. క్రిస్మస్ ఆత్మను కార్యరూపంలో చూపిస్తు తన కుమారుడి ప్రాణాలను కాపాడేందుకు కిడ్నీ దానం చేయనున్న ఒక సిబ్బంది సభ్యురాలికి మద్దతుగా పాఠశాల మొత్తం సిబ్బంది ఏకమై నిధుల సేకరణ చేపట్టింది. ఈ వేడుకను కేవలం పండుగలా కాకుండా కరుణకు ప్రతీకగా నిలిపింది. సెయింట్ పీటర్స్ హై స్కూల్ లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

### - క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న పాటశాల సెక్రటరీ అల్ఫోన్స్ రెడ్డి, డైరెక్టర్ అరుణ రెడ్డి ప్రిన్సిపాల్ సువర్ణ

**బోయినపల్లి, డిసెంబర్ 20. (ప్రజా జ్యోతి):** క్రిస్మస్ పండుగ అంటే ఆనందం, దా తృత్వం కరుణతో కూడిన పండుగ అని బోయినపల్లి సెయింట్ పీటర్స్ పాఠశాల కరస్పాండెంట్ అల్ఫోన్స్ రెడ్డి అన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు గీతాలు ఆలపించి మధురమైన క్రిస్మస్ కారోల్స్ పండుగ స్ఫూర్తితో గడిపారు. ఈ సందర్భంగా సాంటా క్లాజ్ సందడి, క్రిస్మస్ కేక్ కటింగ్ ప్రతి విద్యార్థికి క్రిస్మస్ బహుమతుల పంపిణీ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం ఆయన మాట్లాడుతు ప్రేమ, వినయం సేవాభావమే క్రిస్మస్ వేడుకలకు నిజమైన అర్థమని ఆయన వ్యాఖ్యానించారు. అదేవిదంగా డైరెక్టర్ అరుణ రెడ్డి, ప్రిన్సిపల్ కె సువర్ణ లు వేడుకలకు హాజరైన విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. క్రిస్మస్ ఆత్మను కార్యరూపంలో చూపిస్తు తన కుమారుడి ప్రాణాలను కాపాడేందుకు కిడ్నీ దానం చేయనున్న ఒక సిబ్బంది సభ్యురాలికి మద్దతుగా పాఠశాల మొత్తం సిబ్బంది ఏకమై నిధుల సేకరణ చేపట్టింది. ఈ వేడుకను కేవలం పండుగలా కాకుండా కరుణకు ప్రతీకగా నిలిపింది.

# డబుల్ బెడ్రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు అండగా ఉంటాం

### - టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి





**మహేశ్వరం, డిసెంబర్ 20, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గంలో లబ్ధిదారులకు ప్రభుత్వం కేటాయించిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లను త్వరలోనే అందజేసేలా కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ చిలుక ఉపేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణ పురం డివిజన్ సరూర్ నగర్ డివిజన్ ప్రాంతానికి చెందిన లబ్ధిదారులు ఆయనను కలిసి తమ విన్నపాన్ని అందజేశారు. మంఖల్ సర్దార్ నగర్‌లో ప్రభుత్వం తమకు కేటాయించిన డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పట్టాలు ఉన్నప్పటికీ, ఇంకా గృహ ప్రవేశం కల్పించలేదని వారు ఈ సందర్భంగా వివరించారు. ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మంఖల్ సర్దార్ నగర్‌లో ఇళ్ల పట్టాలు పొందిన ప్రతి లబ్ధిదారునికి న్యాయం జరిగేలా చూస్తాం అన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులతో మాట్లాడి, పెండింగ్‌లో ఉన్న ప్రక్రియను వేగవంతం చేస్తాం అని ప్రభుత్వం తరపున లబ్ధిదారులకు త్వరలోనే ఇళ్లు అప్పగించేలా చొరవ తీసుకుంటాం కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు దక్కేలా చూస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు శేషు, శేఖర్, ప్రసాద్, అశోక్, మల్లయ్య, రవి, మరియమ్మ, గీతాంజలి, మమత, మణెమ్మ, పల్లె సంగీత, కంచర్ల యాదమ్మ, జయమ్మ, పద్మ, సంతోష్, అనిత, ఎస్.కె జారియా, అస్మా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఉచిత ఉపాధి శిక్షణ

### - కామర్స్, ఫైనాన్స్ గ్రాడ్యుయేట్లకు అవకాశం

**జూబ్లీహిల్స్, డిసెంబర్ 20(ప్రజాజ్యోతి) :** తెలంగాణలోని శ్రీ సత్యసాయి సేవా సంస్థలు కార్పొరేట్ రంగంలో ప్రారంభస్థాయి అవకాశాలను కోరుకునే కామర్స్ మరియు ఫైనాన్స్ గ్రాడ్యుయేట్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఉచిత ఉపాధి ఆధారిత శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు ప్రకటించాయి. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూగతంలో 100 మందికి పైగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించిన డేటా ఇంజినీరింగ్ కార్యక్రమాల విజయంతో, ఈ సంస్థ ఇప్పుడు నిరుద్యోగులైన కామర్స్ మరియు ఫైనాన్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్ల కోసం ఈ కొత్త చొరవ ద్వారా తన సేవలను విస్తరిస్తోందన్నారు. ఈ కార్యక్రమం కార్పొరేట్ రంగం లేదా సీఏ సంస్థలలో కెరీర్‌ను ప్రారంభించాలనుకునే ఎంబీఏ (ఫైనాన్స్) మరియు ఎం.కామ్ గ్రాడ్యుయేట్ల కోసం ఉద్దేశించినది. ప్రస్తుతం సీఏ లేదా సీఎంఏ వంటి వృత్తి విద్యా కోర్సులు చదువుతున్న అభ్యర్థులు ఈ బ్యాచ్‌కు అర్హులు కాబోరాని అన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఈ శిక్షణ పాఠ్యాంశాలను చాలా జాగ్రత్తగా రూపొందించారు. ఇందులో కార్పొరేట్ అకౌంటింగ్ ప్రాథమికాంశాలు, బిజినెస్ కమ్యూనికేషన్ స్కిల్స్, కార్పొరేట్ నైతిక విలువలు , పని ప్రదేశంలో ఉండాల్సిన సంసిద్ధత, మరియు ఇంటర్వ్యూలను ఎదుర్కొనే విధానం వంటి అంశాలు ఉంటాయి. ఐటీ/ఐటీఈఎస్ కంపెనీలు, కార్పొరేట్ సేవా రంగాలు మరియు సీఏ సంస్థలలో ప్రారంభ స్థాయి ఉద్యోగాలకు అభ్యర్థులను సిద్ధం చేయడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం అన్నారు.



యువత సాధికారత మరియు సేవా ఆధారిత విద్య పట్ల సంస్థకు ఉన్న అంకితభావాన్ని ప్రతిబింబిస్తూ, ఈ కోర్సును పూర్తిగా ఉచితంగా అందిస్తున్నారన్నారు.

దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ 24 డిసెంబర్ 2025. ఈ బ్యాచ్ జనవరి 2026 మొదటి వారం నుండి ప్రారంభమవుతుంది. శిక్షణ హైదరాబాద్‌లోని ఖైరతాబాద్‌లో నిర్వహించబడుతుందన్నారు. ఆసక్తి మరియు నిబద్ధత కలిగిన అభ్యర్థులు ఈ లింక్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు: https://sethu.ai/commerce

# నాగార్జున గ్రామర్ హై స్కూల్ స్కూల్ లో ఫన్ ఫ్యూజన్ ఫీస్ట్

## నాగార్జున గ్రామర్ హై స్కూల్ స్కూల్ లో ఫన్ ఫ్యూజన్ ఫీస్ట్

### - బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి):** నాగార్జున గ్రామర్ హై స్కూల్ ఫన్ ఫ్యూజన్ ఫీస్ట్ చాలా అద్భుతంగా జరిగింది. సైన్స్ కి సంబంధించి తెలంగాణ కల్చర్ గురించి పిల్లలు అద్భుతంగా చెప్పారు. పిల్లలు చేసిన ఆహార పదార్థాలు చాలా రుచికరంగా ఉన్నాయి. అందులో ఫ్రీ ప్రైమరీ రైతు బజార్ చాలా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి వచ్చిన పిల్లల యొక్క తల్లిదండ్రులు ఎంతో సంతోషపడ్డారు. చందానగర్ కార్పోరేటర్ నాగార్జున హై స్కూల్ కరెస్పాండెంట్ శ్రీ కె శ్రీనివాస్ శంకర్, కె శిరీష ముఖ్య అతిథులు పాల్గొన్నారు. బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు చాలా ఉపయోగపడతాయని అన్నారు. ప్రతి విద్యార్థికి మంచి ఆలోచన సమాజంలో విద్యతోపాటు మన సంస్కృతి సాంప్రదాయాలు మన వ్యాపారంతో పాటు వ్యవసాయం ఆరోగ్యం ఆటపాటలు సంస్కృతిక కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని అన్నారు. విద్యార్థికి చిన్నప్పటినుండే సాంస్కృతిక సాంప్రదాయాలపై తెల్చే విధంగా విద్య బోధన ఉండాలి అని అన్నారు. విద్యార్థి అన్ని రంగాల్లో ధైర్యంగా విద్యా వైద్యం వ్యవసాయం ఆర్థిక వనరులు రాజకీయంగా ఎలా ఎదగాలో విద్యార్థులకు ప్రతి విషయం నేర్పించాలి అని అన్నారు. విద్యార్థులకు నాలుగు గోడల మధ్య ప్రపంచాన్ని పరిచయం చేయాలని సమాజ పోకడ, విలువలు, ధర్మాలు సంప్రదాయాలు సంస్కృతి ముఖ్యంగా క్రమశిక్షణ ఎదుటివారితో నడుచుకునే సంస్కారం నేర్పాలని అన్నారు.



# రానున్న ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**- కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి**
**-తెలంగాణలో రానున్నది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే**
**- బిజెపి చీఫ్ ఎన్ రామచందర్ రావు**
**- నూతనంగా ఎన్నికైన కందుకూరు మహేశ్వరం మండలాల సర్పంచ్ లను ఘనంగా సన్మానం**







**మహేశ్వరం, డిసెంబర్ 20, (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు,మహేశ్వరం మండలాలలో ఘన విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ సర్పంచ్ లను వారి పాలకవర్గాన్ని శనివారం నాడు రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ ఆధ్వర్యంలో నాంపల్లి లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావుచేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వికసిత్ భారత్ లక్ష్యంలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు అవుతున్నారని దానికి నిదర్శనమే ఇటీవల జరిగినటువంటి సర్పంచ్ ఎలక్షన్ లలో భారతీయ జనతా పార్టీకి విశేష ఆదరణ లభించిందని అన్నారు. రానున్న ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల్లో ప్రజలందరూ భారతీయ జనతా పార్టీని ఆదరించాలని నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు మాట్లాడుతూ ఫ్యూచర్ సిటీ నిర్మిస్తున్న కందుకూరు మండలంలో మెజారిటీ సర్పంచ్ స్థానాలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలిపించారని తెలంగాణ రాష్ట్రంలో రానున్నది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు ,రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్ ,రాష్ట్ర అధికార ప్రతినిధి గంగాపురం వెంకట్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్, మండల అధ్యక్షులు అంజి రెడ్డి, యాదిష్, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మెదక్ ఎంపీ రఘునందన్ రావు కలిసిన బాకారం సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్



**మొయినాబాద్ :డిసెంబర్ 20 ( ప్రజా జ్యోతి )** గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగాలని తన పూర్తి మద్దతు సహకారం ఉంటుందని, బిజెపి నుండి పథకాలను బాకారం ప్రజలందరికీ అందే విధంగా పూర్తి సహకారం ఉంటుందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు, ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించిన భాకరం గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ మెదక్ ఎంపీ రఘునందన్ రావుని మర్యాదపూర్వకంగా కలిశారు, అనంతరం శాలువాతో సన్మానించి, పుష్పగుచ్చంతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు, గ్రామాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు,

## ప్రతి విద్యార్థి జీవితంలో క్రీడలు ఎంతో ముఖ్యం

**-పభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి**





**శామీర్ పేట్,డిసెంబర్ 20, (ప్రజాజ్యోతి)**ప్రతీ విద్యార్థి జీవితంలో క్రీడలు ఎంతో ముఖ్యమని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, అన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధి జగన్ గూడ లోని మైనార్టీ గురుకుల పాఠశాలలో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సొసైటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా క్రీడా పోటీలను సందర్శించి విజేతలైన విద్యార్థులకు బహుమతులు, మెడల్స్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... క్రీడలు జీవితంలో గెలుపు, ఓటములను నేర్పిస్తాయని, దీంతో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తట్టుకునే శక్తి సమకూరుతుందన్నారు. జీవితంలో గెలుపు, ఓటములను సమానంగా తీసుకునే శక్తి ఒక క్రీడకు మాత్రమే ఉందన్నారు.

విద్యార్థులు భవిష్యత్తులో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి ఇలాంటి క్రీడా పోటీలు ఉపయోగపడతాయన్నారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ....గురుకుల పాఠశాలలో ఉన్న వసతులు ఉపయోగించుకొని, మంచి ఉద్యోగాలలో స్థిరపడాలని, చైనాలో లాగా మహిళలందరూ వర్కింగ్ ఉమెన్స్ అని నిరూపించుకోవాలని, హౌస్ వైఫ్స్ కావద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ కాంతమ్మ, ఆర్డీవో ఉపేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టిఏ మెంబర్ జైపాల్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, మూడుచింతలపల్లి అలియాబాద్ మున్సిపాలిటీల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్, రమేష్, మాజీ సర్పంచ్ లు కంతం కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ ఇర్రి రవీందర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

# మేమేం పాపం చేశాం...మా భూములు మాకు ఇప్పించండి!

**-యోనియా రిసార్ట్స్ ఉన్నట్లు తప్పుడు పత్రాలు సృష్టించిండ్రు**
**-ప్రెస్ క్లబ్ కార్యాలయంలో బొమ్మరాసి పేట్ బాధిత రైతుల ఆవేదన**



**శామీర్ పేట్, డిసెంబర్ 20(ప్రజాజ్యోతి)**మేము సాగు చేసుకుంటూ బ్రతుకుతున్న మా భూములను కొంతమంది అక్రమార్కులు లాక్కోవాలని చూస్తూ, గత కొంత కాలంగా కుట్రపన్ని మాపై తప్పుడు కేసులు పెట్టి మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారంటూ బొమ్మరాసి పేట రైతులు శనివారం శామీర్ పేట్ ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ పెట్టి విలేకరుల ద్వారా సీఎం రేవంత్ రెడ్డిని, స్థానిక ఎమ్మెల్యేను, జిల్లా కలెక్టర్ ను, పోలీసులను కోరారు. శామీర్ పేట మండలం బొమ్మరాసిపెటకు చెందిన రజక కులానికి చెందిన వీరన్నగారి వెంకయ్య, నర్సింహా ల వారసులు ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ.....గత మూడు తరాలుగా శామీర్ పేట మండలం బొమ్మరాసిపేట గ్రామంలోని సర్వే నెంబర్ 432లో మొత్తం 10ఎకరాల 27గుంటల భూమి ఉందని దాన్ని సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నామని, అయితే దీనిలో కొంత భాగం 5ఎకరాల 4గుంటల భూమిలో 80ఏండ్ల నుంచి కబ్జాలో ఉండి సాగు చేస్తున్నామని మాతో పాటు కబ్జాదారైనా నక్క ఎల్లయ్య నుంచి కొనుగోలు చేశామని పేర్కొన్నారు. లియోనియా రిసార్ట్ ఉన్నట్టుగా తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమంగా రెవెన్యూ అధికారులను మభ్యపెట్టి వీరన్నగారి వెంకయ్య, నర్సింహా వారసులమైన మా పేర్లను తొలగించి లియోనియా చక్రవర్తి రాజు పేరు నమోదు చేసుకున్నారని బాధితులు ఆరోపించారు. 2011సంవత్సరం లో రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి రికార్డులను పరిశీలించగా మా పేర్లు తొలగించి చక్రవర్తి రాజు పేరు నమోదు చేసి ఉందని ఆయన పేరు ఎలా నమోదు చేశారని సంబంధిత అధికారులను అడిగితే దరఖాస్తు పెట్టమంటే పెట్టమని అంటూనే,అప్పట్లో రెవెన్యూ సదస్సులో అప్పటి తహసీల్దార్ శ్రీనివాస్ కు మా పేర్లు నమోదు చేయాలని దరఖాస్తు పెట్టుకున్నామని, తధనంతరం అప్పటి విఆర్ఓ పంచనామా నిర్వహించగా,చుట్టుపక్కల రైతులను పంచులు, సాక్షులు చేసి ఆ భూమి వీరన్నగారి వారసులే కాస్తు చేస్తున్నారని రాసుకున్నారని తెలిపారు. అయితే చక్రవర్తి రాజు తహసీల్దార్ ను మ్యానేజ్ చేసి ఆ స్థలం లో ధాబా హెూటల్ ఉన్నట్టు తప్పుడు సమాచారం ఇప్పించాడని పేర్కొన్నారు. దింతో మేము కలెక్టర్ ను సంప్రదిస్తే 432సర్వే నెంబర్లో వీరన్నగారి కృష్ణమూర్తి వాళ్లే ఉన్నారా లేదా రిపోర్ట్ ఇవ్వాలని తహసీల్దార్ కి ఆదేశాలిచ్చారని ఇప్పటివరకు ఎలాంటి రిపోర్ట్ ఇవ్వలేదని తెలిపారు. చక్రవర్తి రాజు బినామీ వెంకట రామరాజు పేరు మీద కబ్జా కాలం లో పేరు నమోదు చేయించి 2014లో వీరన్నగారి వారసులమైన మాకు కోర్టు సామాన్లు జారీ చేశారని దానికి బదులిచ్చామని 2015లో మేము ఓ పత్రికలో స్టేట్మెంట్ ఇచ్చామని అది చూసిన వెంకటపతి రామరాజు వ్యవస్థలను మ్యానేజ్ చేసి పోలీస్ ప్రొటక్షన్ తీసుకొని వచ్చి మమ్మల్ని దుర్భాషలాడుతూ భయభ్రాంతులకు గురిచేసి ఇష్టమొచ్చినట్లు దౌర్జన్యం చేస్తూ,ఇది నాది అని చెప్పించాడని వివరించారు. మేము 2017లో హైకోర్టు కు వెళ్లి స్టే తెచ్చుకున్నామని, 2025 డిసెంబర్ 20అయినా స్టే కొనసాగుతుందని అన్నారు. అయితే ఈ నెల 5న హద్దుబందులు వాళ్లే చెడగొట్టి మేము చెడగొట్టామని పోలీస్ స్టేషన్ కి వెళ్లి పిర్యాదు చేసిన్నట్లు ప్రెస్ మీట్ లో తెలిపారు. పోలీస్ స్టేషన్ కు రావాలని ఫోన్ చేశారని మరుసటి రోజు వెళితే ఎందుకు హద్దులు చేరిపేశారని సిఐ అడిగితె అది మా భూమి అని దాని మీద స్టేటస్కో ఉందని తెలిపామన్నారు. అప్పుడు మీరెందుకు వెళ్లారని వెంకట రామరాజు ను అడగండని మమ్మలిని స్టేషన్ నుంచి పంపించేశారని తెలిపారు. మరల ఈ నెల 19న మధ్యాహ్నం మొలుగుపాటి వెంకట రామరాజు రాయి కడీలు డంపు చేయించి సుమారు 15మంది కడీలు పాతడానికి వచ్చారని వెంటనే పోలీస్ స్టేషన్ కి వెళ్లి స్టేటస్కో ఉన్న భూమిలో కోర్టు స్టేటస్కో ను గౌరవించకుండా ఎలా కడీలు వేస్తారని పిర్యాదు చేశామని, దీంతో పిర్యాదు ఏమి అవసరం లేదని నేను పరిశీలిస్తానని సీఐ తెలిపినట్లు మీడియా ముందు వారి గోడు వెళ్ళబోసుకున్నారు. కడీలు వేయడానికి ప్రయత్నించడమేగాక రాత్రికి రాత్రే సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారన్నారు. మేమేం పాపం చేశాం... మా భూములు మాకు ఇప్పించి, అక్రమార్కుల పై చర్యలు తీసుకోవాలంటూ కలెక్టర్ ను, సీఎం రేవంత్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు వజ్రెష్ యాదవ్ ను, స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి ని బాధితులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీరన్నగారి వెంకయ్య, నరసింహల వారసులు కృష్ణమూర్తి, సురేందర్, దేవేందర్, రాములు, లక్ష్మయ్య, శ్రీనివాస్, సత్యనారాయణ, విజయ భాస్కర్, సహదేవ్, తులసిదాస్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## అవర్ లేడీ ఆఫ్ వేలాంగని చర్చ్ వార్షికోత్సవం, క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్



**సికింద్రాబాద్/బోయిన్ పల్లి, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శనివారం సాయంత్రం మోండా డివిజన్ పరిధిలోని రెజిమెంటల్ బజార్‌లో గల అవర్ లేడీ ఆఫ్ వేలాంగని చర్చ్‌లో నిర్వహించిన వార్షికోత్సవం, క్రిస్మస్ వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ ఏసుక్రీస్తు బోధనలైన ప్రేమ, సేవ, త్యాగం, క్షమాగుణాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో అనుసరించాలని పిలుపునిచ్చారు. ఏసుక్రీస్తు చూపిన మార్గాన్ని అనుసరించి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. క్రిస్మస్ పండుగ శాంతి, సోదరభావం, మానవత్వానికి ప్రతీక అని పేర్కొంటూ, సమాజంలో ఐక్యత మరింత బలపడాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గణేష్ టెంపుల్ ఛైర్మన్ ప్రభాకర్ యాదవ్‌తో పాటు చర్చ్ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లైన్స్ టౌన్ కాలనీలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్



**బోయిన్ పల్లి, డిసెంబర్ (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ పరిధిలోని లైన్స్ టౌన్ కాలనీ, అస్మత్‌పేట్ మెయిన్ రోడ్‌లో పోచమ్మ టెంపుల్ సమీపంలో శనివారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్నదానానికి మించిన దానం లేదని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. పేదలకు ఒక పూట భోజనం అందించడం గొప్ప సేవ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గడ్డం నర్సింగరావుతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు మక్కల మహేష్, శ్యామ్, మోహన్ ముదిరాజ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్, శేఖర్, కృష్ణ, రమేష్, శ్రవణ్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన బండ మహేష్‌కు నివాళులు అర్పించిన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్



**బోయిన్ పల్లి, డిసెంబర్ 20. (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ పరిధిలోని వల్లబ్‌నగర్‌కు చెందిన బండ మహేష్ అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే శనివారం ఉదయం ఓల్డ్ బోయిన్‌పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ గోవర్ధన్ రెడ్డితో కలిసి మృతుని నివాసానికి వెళ్లి పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ, మృతుని కుటుంబానికి తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు, మృతునికి ఉన్న ఇద్దరు పిల్లల విద్యాభ్యాసం నిలిచిపోకుండా వారి స్కూల్ ఫీజుల విషయంలో కూడా సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన కార్పొరేటర్, బండ మహేష్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# .ప్రతి విద్యార్థి జీవితంలో క్రీడలు ఎంతో ముఖ్యం

### - ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి



**శామీర్ పేట్, డిసెంబర్ 20, (ప్రజాజ్యోతి)** ప్రతీ విద్యార్థి జీవితంలో క్రీడలు ఎంతో ముఖ్యమని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, అన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధి జగన్ గూడ లోని మైనార్టీ గురుకుల పాఠశాలలో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సొసైటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా క్రీడా పోటీలను సందర్శించి విజేతలైన విద్యార్థులకు బహుమతులు, మెడల్స్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... క్రీడలు జీవితంలో గెలుపు, ఓటములను నేర్పిస్తాయని, దీంతో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తట్టుకునే శక్తి సమకూరుతుందన్నారు. జీవితంలో గెలుపు, ఓటములను సమానంగా తీసుకునే శక్తి ఒక క్రీడకు మాత్రమే ఉందన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి ఇలాంటి క్రీడా పోటీలు ఉపయోగపడతాయన్నారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ....గురుకుల పాఠశాలలో ఉన్న వసతులు ఉపయోగించుకొని, మంచి ఉద్యోగాలలో స్థిరపడాలని, చైనాలో లాగా మహిళలందరూ వర్కింగ్ ఉమెన్స్ అని నిరూపించుకోవాలని, హౌస్ వైఫ్స్ కావద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ కాంతమ్మ, ఆర్డీవో ఉపేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టిఏ మెంబర్ జైపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, మూడుచింతలపల్లి అలియాబాద్ మున్సిపాలిటీల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోసకాయల వెంకటేష్, రమేష్, మాజీ సర్పంచ్‌లు కంఠం కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ ఇర్రి రవీందర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే, కార్పొరేటర్, అభివృద్ధి కార్యక్రమాలపై మీడియాతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ డివిజన్ కార్యదర్శి మేకల హరినాథ్ ముదిరాజ్



**బోయిన్ పల్లి, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):** అభివృద్ధికి చిరునామాగా నిలిచింది ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్‌లేనని బోయిన్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి మేకల హరినాథ్ ముదిరాజ్ స్పష్టం చేశారు. శనివారం ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నేతలు గడ్డం నర్సింగ్, వాసు యాదవ్, బాలరాజు గుప్తా, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేకల హరినాథ్ మాట్లాడుతూ, అభివృద్ధికి ప్రతీకలుగా నిలిచిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్‌లను విమర్శించే స్థాయి కొందరికి లేదని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే నాయకుల తీరును ప్రజలు గమనిస్తున్నారని, వారికి తగిన సమాధానం ప్రజలే ఇస్తారని అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బోయిన్ పల్లి డివిజన్‌ను గత 15 సంవత్సరాలుగా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన ఘనత ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్‌లకే దక్కుతుందని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో కోట్లాది రూపాయల నిధులతో బోయిన చెరువు అభివృద్ధి, చెరువు కట్టపై రహదారుల నిర్మాణం, వాకింగ్ ట్రాక్‌ల ఏర్పాటు, పార్కుల అభివృద్ధి, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, బస్తీ దవాఖానాల ఏర్పాటు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ప్రతి కాలనీ, బస్తీలో మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పని చేశామని పేర్కొన్నారు. అదేవిధంగా భారీ నిధులతో రెయిన్ వాటర్ డ్రైన్ల నిర్మాణం, పార్కుల్లో ఓపెన్ జిమ్‌ల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులు నిర్వహించామని చెప్పారు. ఈ అభివృద్ధిని గుర్తించిన ప్రజలు వరుసగా మూడు సార్లు బ్రహ్మరథం పట్టి గెలిపించారని ఆయన గుర్తుచేశారు. మా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్‌లపై అనవసర విమర్శలు చేస్తే సహించేది లేదని, ఇకపై ఇలాంటి చౌకబారు ఆరోపణలు చేస్తే ఖబర్దార్ అంటూ మేకల హరినాథ్ ముదిరాజ్ హెచ్చరించారు.

# లోతుకుంట జంక్షన్‌లో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం



### హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహణ

**బోయిన్ పల్లి, నవంబర్ 20 (ప్రజా జ్యోతి):** హైదరాబాద్ సిపి వి.సీ. సజ్జనార్, ఐపీఎస్ పర్యవేక్షణలో, డి. జోఎల్ డేవిస్, ఐపీఎస్, జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్), రాహుల్ హెగ్డే బి.కె., ఐపీఎస్, డీసీపీ, సి. వెనుగోపాల్ రెడ్డి, అదనపు డీసీపీ సమన్వయంతో శనివారం తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లోతుకుంట జంక్షన్ వద్ద రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. అనిల్ సర్వేజన ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా హైదరాబాద్ నగరంలోని ట్రాఫిక్ జంక్షన్లలో బాధ్యతాయుత డ్రైవింగ్ అలవాట్లను ప్రోత్సహించడం, ప్రమాదకర ప్రవర్తనలను తగ్గించడం లక్ష్యంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జి. శంకర్ రాజు, ఏసీపీ, వి. సర్దార్ నాయక్, ఇన్స్పెక్టర్, యుగంధర్ ఎస్ఐ, మారుతి ఎస్ఐలతో పాటు తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. యమధర్మరాజు వేషధారణలో కళాకారుడు అర్జునరావు ద్వారా ప్రత్యేక అవగాహన ప్రదర్శన నిర్వహించి ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం తీసుకొచ్చారు. ఇప్పటివరకు నగరంలోని 20 ట్రాఫిక్ జంక్షన్లలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించగా, రాబోయే రోజుల్లో మిగతా జంక్షన్లలో కూడా కొనసాగించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రత, హెల్మెట్ వినియోగం, సీటుబెల్ట్ ధారణ, స్టాప్‌లైన్ పాటించడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని ప్రజలను కోరారు.

# నాకు అండగా నిలిచిన గ్రామ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటా

**- గ్రామాన్ని ఆదర్శమైన గ్రామంగా తీర్చే దిద్దుతా**

**- నేను ఇచ్చిన హామీలు అన్ని ఖచ్చితంగా నెరవేరుస్తా**

**- నన్ను గెలిపించిన గ్రామ ప్రజలు మహిళలు యువతకు పేరుపేరునా కృతజ్ఞతలు**

**- సరస్వతి గూడ గ్రామ సర్పంచ్ కంబాలపల్లి గిరిజ విష్ణువర్ధన్ రెడ్డి**





**మహేశ్వరం,డిసెంబర్ 20, (ప్రజా జ్యోతి)** నాకు అండగా నిలిచిన గ్రామ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని సరస్వతి గూడ గ్రామ సర్పంచ్ కంబాలపల్లి గిరిజ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గిరిజ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. సరస్వతి గూడ గ్రామ సర్పంచ్ గా గెలుపు కోసం కృషి చేసిన గ్రామ ప్రజలు మహిళలు ముఖ్యంగా యువత వారందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల ముందు ప్రచారంలో గ్రామానికి నేను ఇచ్చిన హామీలు అన్నిటిని కచ్చితంగా నెరవేరుస్తా అని అన్నారు. రాష్ట్రంలో మా ప్రభుత్వం ఉందని స్థానిక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కెఎల్ఆర్ సహకారంతో గ్రామానికి అధిక నిధులు తీసుకొచ్చే అభివృద్ధి చేస్తారని గిరిజ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. గతంలో గ్రామాన్ని భ్రష్టు పట్టించారని అభివృద్ధి నోచుకోలేక పోయిందన్నారు. గ్రామ ప్రజలు గ్రామ పెద్దల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేయాలి గ్రామ సమస్యలను పరిష్కారం కోసం అందరి సహకారం తీసుకుంటూ గ్రామాన్ని ఉత్తమ గ్రామంగా తీర్చి దిద్దుతానని గిరిజ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఈనెల 22న సర్పంచుల ప్రమాణ స్వీకారం తర్వాత గ్రామ అభివృద్ధిపై దృష్టి పెడతానని గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని గిరిజ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.

# విబి జి రాం జి బిల్లు - 2025 ను రద్దు చేయాలి

**-పరిగి పట్టణ కేంద్రంలో విబి జి రామ్ జి బిల్లు - 2025 ప్రతులు దగ్ధం**

**-మహాత్మా గాంధీ పేరు తొలగించడం సరికాదు**

**- ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్దరణ చేయాలి.**

**- సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య డిమాండ్**



**పరిగి, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):**మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన వికసిత్ భారత్ %-% గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్ బిల్లు, 2025 (విబి జి రాం జి) ను రద్దు చేయాలని సిపిఎం పరిగి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో పరిగి బస్ స్టాండ్ ముందు బిల్లు ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య, బస్స చంద్రయ్య, బుగ్గప్ప మాట్లాడుతూ...పని చేసే హక్కును కల్పించాలన్న సార్వత్రిక డిమాండ్ ఆధారిత చట్టమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ను రద్దు చేసి దాని స్థానంలో తీసుకువచ్చిన జి రామ్ జి బిల్లు ప్రభుత్వ పథకంగా మాత్రమే ఉంటుందని అన్నారు. చట్టబద్ధమైన హక్కులు కార్మికులు కోల్పోతారని అన్నారు. ఈ బిల్లులో పని డిమాండ్‌కు తగినట్లుగా నిధులను కేటాయించాల్సిన బాధ్యత నుండి కేంద్ర ప్రభుత్వం తప్పుకుంటుంది అన్నారు. వ్యవసాయ పనులు ఉధృతంగా వున్న సమయంలో 60 రోజుల వరకు ఉపాధిని సస్పెండ్ చేసేందుకు ప్రభుత్వాలను అనుమతిస్తున్న నిబంధన వల్ల అత్యంత అవసరమైన కాలంలో గ్రామీణ కుటుంబాలకు పనులను నిరాకరిస్తూ, వారు భూస్వాములపై ఆధారపడాల్సిన పరిస్థితి తలెత్తుతుంది అన్నారు. పని ప్రదేశాల్లో డిజిటల్ హాజరును తప్పనిసరి చేయడం సరికాదని అన్నారు. వేతనాల చెల్లింపుల కోసం బడ్జెట్లో కేంద్ర రాష్ట్రాలు 60:40 నిష్పత్తిలో పంచుకోవాలన్న ఏర్పాటును తీసుకురావడం ద్వారా ఈ బిల్లు కేంద్రం బాధ్యతను తగ్గిస్తోంది. పైగా ఈ పథకానికి ఎంఎన్ఆర్ఇజివ్ గా వున్న పేరును జి ఆర్ఎం జి (జి రామ్ జి)గా మార్చాలన్న నీచపు ఆలోచన వెనుక బిజెపి-ఆర్ఎస్ఎస్ సైద్ధాంతిక ధోరణి ప్రతిబింబిస్తోంది. ఈ నేపథ్యంలో విబి-జిఆర్ఎఎంజి బిల్లును తక్షణమే రద్దు చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎండి. హబీబ్, సత్యయ్య, ఉపసర్పంచ్ రఘురామ్, బుజ్జిబాయి, మహిపాల్ రెడ్డి, యాదగిరి, సత్యయ్య, మొగులయ్య, విజయ్, శివ,వార్డ్ సభ్యులు జమిలిబాయి, అలావేలు, అనిత, వెంకటయ్య, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గం చెరువులో శిలువగుట్టలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

**గ్రామస్తులు, ఆడపడుచులకు చీరల పంపిణీ చేసిన శాంతక్క కుటుంబీకులు**

**మోమిన్ పేట్ డిసెంబర్ 20 ( ప్రజా జ్యోతి )** దుర్గం చెరువులోని సిలువగుట్ట వద్ద క్రిస్టమస్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నుంచి వచ్చిన శాంతక్క వారి కుటుంబీకులు ప్రత్యేకంగా పాల్గొని క్రిస్టమస్ వేడుకలకు మరింత శోభ చేకూర్చారు. క్రైస్తవ సంప్రదాయాలకు అనుగుణంగా ప్రార్థనలు నిర్వహించి, యేసు క్రీస్తు బోధించిన ప్రేమ, శాంతి, సోదరభావం సందేశాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం దుర్గం చెరువు, వెల్చాల్, మోరంగపల్లి గ్రామాలకు చెందిన గ్రామస్తులు మరియు ఆడపడుచులకు శాంతక్క వారి కుటుంబీకులు చీరలను పంపిణీ చేశారు. చీరల పంపిణీ కార్యక్రమం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పేదలు, నిరుపేద మహిళలకు అవసరమైన సహాయాన్ని అందించడం ఎంతో సంతోషంగా ఉందని శాంతక్క కుటుంబ సభ్యులు తెలిపారు. క్రిస్టమస్ పండుగను సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం వల్ల పండుగ యొక్క అసలైన ఉద్దేశ్యం నెరవేరుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువతతో పాటు క్రైస్తవ సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శాంతక్క కుటుంబీకుల సేవాభావాన్ని గ్రామస్తులు ప్రశంసిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో కొనసాగించాలని ఆకాంక్షించారు.



# ప్రజల జీవితాలను కాపాడే బాధ్యత మనందరిపై ఉంది

**-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**




**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 20(ప్రజా జ్యోతి):** ప్రజల జీవితాలను కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. శనివారం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రోడ్డు ప్రమాదాలు, రోడ్డు భద్రతలపై సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... రోడ్డు భద్రత నియమాలు పాటించి, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అధికారులు బాధ్యత తో పాటు మానవతా దృక్పథంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ఉద్యోగ బాధ్యతలలో సంతృప్తిని కలిగించే విధంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అధికంగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రమాదాల నివారణకు సంబంధించిన పనులను చేపట్టాలని ఆయన తెలిపారు. జాతీయ రహదారులపై ఉన్నటువంటి గుంతలను పూడ్చి వేయాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. జాతీయ రహదారులకు గల అనుసంధాన రోడ్లను గుర్తించి స్పీడ్ బ్రేకర్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి అధికారిని కలెక్టర్ ఆదేశించారు. మలుపులు ఉన్న రోడ్లను గుర్తించే విధంగా ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. జాతీయ రహదారుల జంక్షన్లలో సోలార్ వీధిలైట్ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. పాఠశాల కళాశాలల విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్గించాలని , ట్రాఫిక్ నిబంధనలు పాటించడం మనందరి భాధ్యత అని అప్పుడే ప్రమాధాలు జరగకుండా నివారించవచ్చని ఆయన తెలిపారు. ఆర్టీసీ డ్రైవర్లకు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేపట్టి వైద్య సేవలు అందించాలని డిపో మేనేజర్ కు కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ బ్లడ్ బ్యాంకులలో రక్తము నిలువలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ కు సూచించారు. మోతాదుకు మించి రవాణా చేపడుతున్న వాహనాలను గుర్తించి వాటిని సీజ్ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారిని ఆదేశించారు. అక్రమంగా మైనింగ్ చేస్తున్న వాహనాలపై దృష్టి సారించాలని, అదేవిధంగా రవాణ, మైనింగ్ అధికారులు ఉమ్మడి తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, అదనపు ఎస్పీ బి.రాములు నాయక్, రవాణా అధికారి వెంకట్ రెడ్డి, ఆర్టిఏ మెంబర్ జాఫర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వికారాబాద్ ఇజ్జత్ తీసిన స్పీకర్

**-ఎమ్మెల్యేలు పార్టీ మారిన విషయం ప్రజలందరికీ తెలిసిన స్పీకర్ కు కనిపించడం లేదు**

**-డా. మెతుకు ఆనంద్**



**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 20(ప్రజా జ్యోతి):** శనివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధ్యక్షతన తాండూరు నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపొందిన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారిన విషయం ప్రజలందరికీ తెలిసినా, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కళ్ళు మూసుకుని వ్యవహరించారని ఆరోపించారు. సీఎం చేతిలో కీలుబొమ్మగా మారిన స్పీకర్ రాజకీయ నైతికతను విస్మరించి, సాంకేతిక కారణాలతో ఫిరాయింపు ఎమ్మెల్యేలకు క్లీన్ చీట్ ఇవ్వడం ద్వారా శాసనసభాపతి పదవికి కళంకం తెచ్చారని, దీంతో వికారాబాద్ గౌరవాన్ని దెబ్బతీశారని డా. మెతుకు ఆనంద్ వ్యాఖ్యానించారు.